# MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE

## (UGC - AUTONOMOUS)

**Report on**

**Human Immunodeficiency Virus Awareness Rally**

**Organized by NCC & NSS Cell**

**1st December 2017**







**Submitted by: Dr K V Raaju – NSS Programme Officer, MITS**

**World AIDS Day** is dedicated to raise awareness of the AIDS pandemic caused by the spread of HIV infection and to mourn those who have died of the disease. Government and health officials, non-governmental organizations, and individuals around the world observe the day to educate people on AIDS prevention and control.

As of 2017, AIDS has killed between 28.9 million and 41.5 million people worldwide, and an estimated 36.7 million people are living with HIV, making it one of the most important global public health issues in recorded history. Thanks to recent improved access to antiretriviral treatment in many regions of the world, the death rate from AIDS epidemic has decreased since its peak in 2005 (1 million in 2016, compared to 1.9 million in 2005).

All the NCC cadets and NSS volunteers assembled before the admin block at 4 pm and went on a rally with slogans on the prevention of AIDS. People were told not to discriminate the patients of HIV and were advised to pity them and to encourage them in taking medicine and treatment. The rally reached Angallu and created awareness among the villagers. In this event 110 NSS Volunteers and 350 students are participated and Angallu village 700 families got awareness

### Paper Clips:

# అవగాహనతో ఎయిడ్స్ నిర్మూలన




**కురబలకోట: అంగళ్లులో ఎయిడ్స్‌డే ర్యాలీ**

కురబలకోట మండలంలో ఎయిడ్స్‌డే సందర్భంగా శుక్రవారం అంగళ్లులో మిట్స్ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్, ఎన్సీసీ, ఎంసీఏ విద్యార్థులు ర్యాలీ, ప్రదర్శన నిర్వహించారు.

# ఎయిడ్స్‌పై ర్యాలీ

కురబలకోట, డిసెంబర్ 1 ప్రభాతవార్త :

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలోని విద్యార్థులు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సి.యువరాజ్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి అంటురోగం కాదని తగు జాగ్రత్తలు తీసుకుంటే వ్యాధి నయం అవుతుందని తెలిపారు. ఎయిడ్స్ వ్యాధి రోగుల పట్ల సమాజంలో చిన్నచూపు చూడడం తగదన్నారు. విద్యార్థులు ఎయిడ్స్‌పై నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ రాజు, ఎంబిఏ విద్యార్థులు, ఎంసిఏ విద్యార్థులు పాల్గొన్నారు.




Sat, 02 December 2017
epaper.vaartha.com//c/24172449

# హెచ్ఐవీ లేని సమాజాన్ని నిర్మిద్దాం..!

**అవగాహనతోనే ఎయిడ్స్ నిర్మూలన సాధ్యం**

**కురబలకోట, న్యూస్‌టుడే:** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా మండలంలో శుక్రవారం ర్యాలీలు, అవగాహన సదస్సులు జరిగాయి. కురబలకోట పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ చందన ప్రియ, సీహెచ్‌వో జయచంద్రకుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో అంగళ్లులో ర్యాలీ, అవగాహన సదస్సు చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో వక్తలు మాట్లాడుతూ.. అక్రమ లైంగిక సంబంధాల కారణంగా ఎయిడ్స్ వ్యాపిస్తుందన్నారు.

MITS organized an awareness program on preventing AIDS in view of "WORLD AIDS DAY" On this event, college Principal Dr. C. Yuvaraj spoke about the measures and steps to be taken to prevent AIDS. He told that it is not a contagious disease and requested the people to show empathy towards them. NSS cell unit officer Dr. Raju, MBA and MCA students participated in the awareness program.

# "ఎయిడ్స్ వ్యాధి"పై మిట్స్ కళాశాల విద్యార్థులచే అవగాహన ర్యాలీ

**మదనపల్లి రూరల్, డిసెంబర్ 1 (తరణం ప్రతినిధి) :** అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల నందు మిట్స్ కళాశాల విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ మరియు ఎన్‌సిసి విభాగం వారు వరల్డ్ ఎయిడ్స్ డే సందర్భంగా ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మిట్స్ కళాశాల విద్యార్థులు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి, ఎంబిఎ, ఎంసిఎ విభాగం విద్యార్థుల, అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ ర్యాలీని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ 1988 నుండి ప్రతి సంవత్సరం డిసెంబర్ 1వ తేదీని వరల్డ్ ఎయిడ్స్ డేను జరుపుకొంటున్నారు. హెచ్ఐవీకి వ్యతిరేకంగా మరియు హెచ్ఐవీతో బాధపడుతున్న వారికి మద్దతుగా మరియు ఎయిడ్స్ సంబంధించి సంబంధిత అనారోగ్యంతో చనిపోయిన వారి జ్ఞాపకార్థంగా ఈ రోజును జరుపుకుంటున్నామని తెలియజేశారు. 2017 నాటికి ప్రపంచా వ్యాప్తంగా 28.9 మిలియన్ నుంచి 41.5 మిలియన్‌ల మంది ప్రజలు మరణించారని వారు తెలిపారు. ఎయిడ్స్ అంటురోగం కాదని, అంటించుకొనే రోగమని తెలిపారు. ప్రపంచంలో ప్రతి ఒక్కరూ ఏకపత్నీవ్రతుడు శ్రీరాముడుని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి ఒక్క విద్యార్థి విద్యతోపాటు సెక్స్ ఎడ్యుకేషన్‌పై అవగాహన కలిగి ఉండాలని, మితిమీరిన శృంగారం మరియు విచ్చలవిడిగా శృంగారానికి భారతదేశంలో చోటు లేదని విద్యార్థులు ర్యాలీలో నినాదాలిచ్చారు. బహుభార్యతత్వం తగదని, ఒకే భార్య ముద్దని...రెండో భార్య వద్దని ప్రజలకు విద్యార్థులకు ర్యాలీలో వివరించారు. ఈ కార్యక్రమంలో మిట్స్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కూడా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ ర్యాలీలో మిట్స్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.వి.రాజు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




**మిట్స్ ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ర్యాలీ:** ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం అంగళ్ళు సమీపంలోని మిట్స్ ఇంజనిరింగ్ కళాశాల ఎనసిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. కురబలకోట మండలం అంగళ్ళు బస్టాండ్ సర్కిల్ వరకు నినాదాలు చేస్తూ ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కల్పించే విధంగా ఫ్లకార్డులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మిట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.